# ప్రతి దరఖాస్తును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, మే 19, ప్రజాజ్యోతి** : ప్రజావాణిలో వచ్చిన ప్రతీ దరఖాస్తును పరిశీలించి వాటి పరిష్కారీనికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 20 | మే | 2025 ◆ పేజీలు : 5

- "మే " వస్తే కాసుల పంటే...
- ప్రజాజ్యోతి కథనంపై కదిలిన జిల్లా యంత్రాంగం
- అన్ని ఆధారాలు ఉన్నాయంటున్న ఫిర్యాదుదారు భద్రమ్మ
- విచారణ సజావుగా సాగితే ఎలా..?
- అవినీతిపరుల గుండెల్లో అలజడి

ప్రజాజ్యోతి ... ఎఫెక్ట్



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
17 May 2025 - Page 1

- అమ్మ్యామ్యాల కోసం అంతకు తెగించారా..?
- లక్షల రూపాయలు వసూలు చేశారా...?
- మండలంలో కలకలం రేపిన ఐసిడిఎస్ వ్యవహారం

2 లో..

ఆ శాఖలో అసలేం... జరుగుతోంది...?

ఏదైనా ఒక ప్రభుత్వ శాఖలో అవినీతి వ్యవహారం చేయాలంటే ఒకరో, ఇద్దరు ద్వారానో వెళితేనే అది బయటకు వచ్చి నానా రచ్చ అవుతున్న సందర్భంలో.. ఒక శాఖలో ఏకంగా వందల మంది దగ్గర లక్షల రూపాయలు వసూలు చేశారంటూ సంబంధిత శాఖలో విధులు నిర్వహిస్తున్న ఒక ఉద్యోగి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారంటే అసలు శాఖలో ఏం జరుగుతుంది అనే ప్రశ్న సహజంగా ఎదురవుతోంది...

◆ టేకులపల్లి, ప్రజాజ్యోతి

# అవునా... నిజమేనా..?



2 లో..

- ఐసిడిఎస్ వ్యవహారంపై విచారణ షూరు

ప్రజాజ్యోతి దినపత్రికలో మే 17వ తేదిన ప్రచురితమైన "ఆ శాఖలో అసలేం జరుగుతుంది" కథనం యావత్ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది..మండలంలో ఐసిడిఎస్ వ్యవహారంలో పలు కోణాల్లో వివరంగా, విశ్లేషణాత్మకంగా ప్రజాజ్యోతి దినపత్రిక సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకు వెళ్లడంతో.. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ అధికారి డిడబ్ల్యూఓ స్వర్ణలత లేనినా ప్రాథమిక విచారణ నిర్వహించారు. టేకులపల్లి -2 అంగన్వాడీ టీచర్ కే భద్రమ్మను ఏమ్ జరిగింది..ఆరోపణలు నిజమేనా.. అని వివరాలు నమోదు చేసుకున్నారు.

◆ టేకులపల్లి, ప్రజాజ్యోతి



# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 19, ప్రజాజ్యోతి :** 2024–25 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే నెల 22వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఈసారి పరీక్షల్లో ఆదివారం కూడా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు మొత్తం 7635 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి

మిగతా 2 లో...

- పచ్చని పల్లెలను గుడుంబా మంటలు దహించివేస్తోంది.
- పచ్చని సంసారాల్లో గుడుంబా చిచ్చు

# పల్లెల్లో గుప్పుమంటున్న... గుడుంబా....



**టేకులపల్లి,మే19, ప్రజాజ్యోతి :** పచ్చని పల్లెలను మద్యం మంటలు దహించివేస్తోంది. నాటు సారా మహమ్మారికి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతు న్నాయి. కష్టాల కడల్లోకి నెట్టి వేస్తు న్నాయి. మంచినీళ్లు దొరకని చోట కూడా సారా ఏరులై పారుతుంది. బడుగు జీవుల ప్రాణాలను నిత్యం బలవుతున్నాయి. పల్లెలు పచ్చగా ఉంటే అందం.అక్కడ స్వచ్ఛమైన జలాలు పారితే ప్రకృతి పులకరిస్తే పుష్కలంగా పంట సిరులు కురుస్తాయి. అదే పల్లెల్లో గుడుంబా బట్టీలు వెలిస్తే ఆ ఊర్లన్నీ జీవచ్ఛవాలతో నిండిపోయి స్మశాన నిశబ్దాలకు నెలవవుతాయి. బతుకులు చితికిపోయి. పచ్చని కాపురాలు పాడెక్కు తున్నాయి. బద్దు తండా, మద్దిరాల తండా, పెట్రాంచెలక, మద్రాస్ తండా, కొండంగల్ బోడు, బిల్లుడు తండా,

మిగతా 2 లో...

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులకు అందించేలా అధికారులు కృషిచేయాలి : ఐటీడీఏ పీవో

**భద్రాచలం, మే 19 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ఆయన గిరిజనుల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. తన పరిధిలో ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించి మిగిలిన వాటిని అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అమలుచేయాలన్నారు. గిరిజన దర్బార్లో పోడు సమస్యలు,



వ్యక్తిగ సమస్యలు, భూ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణం, పట్టా భూములకు రైతుబంధు, జీవనోపాధి పెంపొందించుకునేందుకు ట్రైకార్ రుణాలు, గురుకులం పాఠశాలల్లో సీట్లు ఇప్పించడం, గిరివికాసం ద్వారా సోలార్ సౌర విద్యుత్ కనెక్షన్లు, వ్యవసాయ భూములకు కరెంటు తదితర వాటికోసం దరఖాస్తు

మిగతా 2 లో...

## ప్రతి దరఖాస్తును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



(మొదటి పేజీ తరువాయి...)
అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

### గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు..

చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో నివసిస్తున్న తోట భార్గవి తన భర్త వేణుగోపాల్ తమకు సర్వేనెంబర్ 114/4/3/2నందు 0.38గుంటల పొలం తన తల్లి నుండి సంక్రమించినదని, అందుకు సంబంధించి పట్టాదారు పాసుపుస్తకం కూడా ఉందని, అయినప్పటికీ తన సోదరులు పొలం సాగు చేసుకోకుండా అడ్డుపడుతున్నారని కావున వారిపై తగున చర్యలు తీసుకోవాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం చంద్రుగొండ తహసీల్దార్ కు ఎండార్స్ చేశారు. పినపాక మండలం కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చోప్పాలా,నర్సాపురం గ్రామస్తులు తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని కావున చోప్పాల నుండి నరసాపురం వరకు , నరసాపురం నుండి ఎస్సీ కాలనీ పెద్దవాగు వరకు బీటీ రోడ్డు నిర్మించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పంచాయతీరాజ్ ఈ ఈ కి కలెక్టర్ ఎండార్స్ చేశారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన నోముల లక్ష్మి తన భర్త బుచ్చయ్య మాది నిరుపేద కుటుంబమని 2024 సంవత్సరంలో సంభవించిన గోదావరి భారీ వరదల కారణంగా తమ ఇంటి నిర్మాణం పూర్తిగా కొట్టుకపోయినదని, ప్రభుత్వం వారు నష్టపరిహారం కూడా అందించినారని అప్పటినుండి తాత్కాలికంగా రేకుల షెడ్డు వేసుకొని జీవనం సాగిస్తున్నామని మళ్లీ వరదలు వచ్చినప్పుడు ఆ గుడిసె కూడా పూర్తిగా కొట్టుకుపోయి నిరాశ్రయులైనమని మా కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయవలసిందిగా కోరుతూ చేసిన దరఖాస్తు ని పరిశీలించి తగు చర్యల నిమిత్తం అశ్వాపురం ఎంపీడీవో కి కలెక్టర్ ఎండార్స్ చేశారు. లక్ష్మీదేవి పల్లి మండలం బోరింగ్ తండా గ్రామంలో నివసిస్తున్న నునావత్ జగన్ మోహన్ దాస్ తన తండ్రి సింగ్ తాను కిరాణా షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నానని, రోడ్డు విస్తరణలో భాగంగా తన కిరాణా దుకాణం పూర్తిగా కోల్పోతున్నానని, తన జీవన ఆధారం కోల్పోతున్నానని కావున తనకు తగిన న్యాయం చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం అదనపు కలెక్టర్ కు ఎండార్స్ చేశారు. బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ గ్రామపంచాయతీకి చెందిన జివాజి రమాదేవి గత 20 సంవత్సరాలుగా మొరంపల్లి బంజర గ్రామపంచాయతీలో నివసిస్తున్నానని తనకు సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నానని, మూడు సెంట్లు కొంత ఖాళీ స్థలం ఉన్నదని ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు పెట్టుకున్నప్పుడు రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు అర్హుల జాబితాలో నా పేరు ఉందని కానీ మూడో విడతలో ఇల్లు మంజూరు చేస్తామని అంటున్నారని ఎంక్వయిరీ చేసి రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం బూర్గంపాడు ఎంపీడీవోకు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డీఓ విద్యా చందన, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులకు అందించేలా అధికారులు కృషిచేయాలి : ఐటీడీఏ పీవో

(మొదటి పేజీ తరువాయి...)
చేసుకున్నారని తెలిపారు. గిరిజన దర్బార్లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్ నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి విడతలవారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్ , డీడీ మణెమ్మ, ఆర్సీవో గురుకులం అరుణకుమారి, ఎస్ఓసీ రవీంద్రనాథ్, ఎస్వి భాస్కరన్, ఏపీవో పవర్ వేణు, డీటీఆర్వోఎస్ఆర్ లక్ష్మినారాయణ, ఎల్డీఆర్ డీటీ మణిధర్, ఉద్యానాధికారి ఉదయ్ కుమార్ , డీఎంజీసీసీ సమ్మయ్య, మేనేజర్ ఆదినారాయణ, మిషన్ భగీరథ ఏఈ నారాయణరావు, ఏడీఎంహెచ్వి చైతన్య, జేడీఎం హరికృష్ణ, ఇతర విభాగాలఅధికారులు పాల్గొన్నారు.

# అవునా.... నిజమేనా..?

**టేకులపల్లి, మే 18,ప్రజాజ్యోతి:** ప్రజాజ్యోతి దిన పత్రికలో మే 17వ తేదిన ప్రచురితమైన"ఆ శాఖలో అసలేం జరుగుతుంది"కథనం యావత్ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది..మండలంలో ఐసిడిఎస్ వ్యవహారంలో పలు కోణాల్లో వివరంగా, విశ్లేషణాత్మకంగా ప్రజాజ్యోతి దిన పత్రిక సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకు వెళ్లడంతో.. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ అధికారి డి డబ్ల్యూ ఓ స్వర్ణలత లేనినా ప్రాథమిక విచారణ నిర్వహించారు. టేకులపల్లి -2 అంగన్వాడీ టీచర్ కే భద్రమ్మను ఏమ్ జరిగింది..ఆరోపణలు నిజమేనా..అని వివరాలు నమోదు చేసుకున్నారు.గత మూడు సంవత్సరాల నుండి "మే" నెల వచ్చిందంటే ఐసిడిఎస్ లో కొందరు మండలాధికారులకు చాలా సంతోషంగా ఉంటుందని ఆమె తెలిపారు. ప్రతి సంవత్సరం మే నెలలో డబ్బులు వసూలు చేయడం ఆనవాయితీగా వస్తుందని ఆమె ఆరోపించారు. ఇప్పటివరకు వారు వసూలు చేసిన డబ్బులు రూ.7.98 లక్షల రూపాయలను వసూలు చేశారని అందుకు సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. గత కొంతకాలంగా ఆ శాఖలో జరుగుతున్న అవినీతిపై పూర్తి సమాచారం జిల్లా ఉన్నతాధికారికి అంగన్వాడి -2 టీచర్ కే భద్రమ్మ వివరణ ఇచ్చారు. ఇదిలా ఉంటే ఇదే విషయంపై ప్రాజెక్ట్ ఆఫీసర్ మంగతాయారును డీ డబ్లువో స్వర్ణలత లేనినా ప్రశ్నించగా ఈ వసుళ్ల పర్వంపై నాకు ఎటువంటి సమాచారం లేదని బదులిచ్చారు. నాకు తెలియకుండానే సూపర్వైజర్ వసూలు చేశారేమో అంటూ తప్పించుకోవడానికి సిడిపిఓ విశ్వ ప్రయత్నాలు చేస్తుందని ఆ శాఖలో బహిరంగ ప్రచారం జరుగుతుంది. తప్పు చేసిన వారిపై జిల్లా అధికారి ఆర్ జెడి తెలియజేస్తామని, ఈకేసు విచారణపైనా పరిధి వరకు విచారించమని, ఉన్నతాధికారుల దృష్టికి తీసు



కెళ్తామన్నాట్లు తెలిసింది.విచారణ తీరుపై అంగన్వాడీ టీచర్ భద్రమ్మ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు ప్రచారం జరుగుతుంది. తప్పు చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకునేలా చేయాలని ఆమె విచారణాధికారి విన్నవించుకోవడం జరిగిందని పేర్కొన్నారు

## పల్లెల్లో గుప్పుమంటున్న గుడుంబా....



(మొదటి పేజీ తరువాయి...)
కొత్త తండా, పాత తండా, రాంపురం టేకులపల్లి కాలనీ తండా మరికొన్ని గ్రామాలలో విచ్చలవిడిగా గుడుంబా కోరలు చాస్తూనే ఉంది.సారాకు బానిసై జనం అటు జేబులను ఇటు ఆరోగ్యాన్ని గుల్ల చేసుకుంటున్నారు.దీనిపై ఆధారపడిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించింది . కొన్ని ప్రాంతాల్లో నల్లబెల్లం దొరక్క పోవడంతో చక్కెర వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. మరికొన్ని చోట్ల మొలాసిస్ తో నాటు సారా కాస్తున్నారు. కల్తీ సారాతో కొందరు ఆస్పత్రుల పాలవుతుంటే ఇంకొందరు ప్రాణాలు కోల్పోతున్నారు.ఎక్సైజ్ శాఖ అధికారులు గుడంబ తయారీదారుల పై దాడులు జరుపుతున్న గ్రామాలలో గుడుంబా తీయడం ఆపడం లేదు.ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా గుడుంబా స్థావరాలపై నిఘా కొరవడటంతో గ్రామీణ ప్రాంతాలతో పాటు పొలాలు, చేన్లు, ఇండ్ల మధ్యనే కాపు సారాయిని కాస్తున్నారు. గుడుంబా తయారు చేసినా, రవాణా చేసినా, అమ్మకాలు చేపట్టినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సంబంధిత శాఖ అధికారులు జారీ చేసిన హెచ్చరికలను గుడుంబా తయారీదారులు, అమ్మకందారులు పెడచెవిన పెడుతున్నారు. దానికి తోడు అత్యాశతో గుడుంబా తయారీలో స్పిరిట్, ద్రావణం, జీడిగింజల మిశ్రమం, యూరియా, నల్లచెక్క లాంటి ప్రమాదకర ఘాటు పదార్థాలను కలపడంతో ప్రజల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా ప్రాణప్రాయ స్థితిలోకి నెట్టి వేస్తున్నారు. గుడుంబా తో ప్రజల ప్రాణాలు గాల్లో కలిసపోతున్నాయి. చిన్నవయస్సులోనే నాటుసారాకు బానిసై అనేక మంది మృత్యువాత పడగా, చాలా మంది మహిళలు వితంతువులుగా మారిన తీరు కలిచివేస్తోంది.మస్తు డిమాండ్ తో ప్రస్తుతం గుడుంబా వ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలు అన్న చందంగా మారింది.

### ఎక్సైజ్ శాఖ వివరణ కోరగా...

గుడుంబాను ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ తరపునుండి అమ్మినా తయారు చేసిన వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని, గ్రామ ప్రజల ద్వారానే, మహిళల ద్వారా, నేటి యువత నడుము బిగించి సారను సంపూర్ణంగా నిర్మూలించడానికి సహకారం అందించాలని కోరారు. అలాగే మా సిబ్బంది అనునిత్యం అందుబాటులో ఉంటారు. మస్తీలో ఉంటారు. గుడంబానేకాదు ప్రభుత్వ నిషేధిత మాదకద్రవ్యాలను క్రయ విక్రయాలను జరిపితే కఠినమైన చర్యలు ఉంటాయని అమ్మేటటువంటి వారికి, దానికి బానిసలు అయినటువంటి వారికి తెలియజేయాలని వారు తెలిపారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)
వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్ రవాణా సదుపాయం కల్పించాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారికి సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు చేరే విధంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయినుంచిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలియజేశారు. పరీక్షలు పూర్తైన తర్వాత జవాబు పత్రాల బండిల్లను పోస్టల్ శాఖ వారు తమ ఆధీనంలో కి తీసుకుని ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా నిర్ణీత ప్రాంతాలకు జాగ్రత్తగా చేర్చాలని పోస్టల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సజావుగా కొనసాగేలా అందరు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని వైద్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీ. సీ. కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. వేసవి దృశ్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి సిహెచ్ వెంకటేశ్వరరావు, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, డిప్యూటీ డిఎంహెచ్వో జయలక్ష్మి, పోలీస్ శాఖ నుండి ఎస్ బి ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీనివాస్, ట్రాన్స్ కో, పోస్టల్ శాఖ ఏ ఎస్ పి చిన్న యాకయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ అహ్మద్, జిల్లా పంచాయతీ కార్యాలయం నుండి రమణారావు ,వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# రైతు భరోసాను వ్యవసాయ సీజన్లోనే రైతులకు అందించాలి



**పాల్వంచ(రూరల్), మే 19, ప్రజాజ్యోతి :** సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కు గిరిజన సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన రైతులకు రైతు భరోసా ఎకరాకు పదివేల చొప్పున సంవత్సరానికి రెండు పర్యాయాలు వ్యవసాయ సీజన్ లోనే రైతులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసాను సకాలంలో అందిస్తామని ఎన్నికలలో రైతులకు హామీ ఇచ్చి నమ్మబలికి ఎన్నికలలో గెలిచి గద్దెనెక్కిన తర్వాత రైతులను వ్యవసాయ సీజన్లో రైతు భరోసాను వేయకుండా మోసం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా ఏర్పడ్డ తండా పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలి. పంచాయితీ శాఖ పరమైన ఉద్యోగాలు గిరిజనులకి ఇవ్వాలని అన్నారు. పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రమాణాలు మెరుగుపరుచుటకు తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని, సంవత్సరానికి కోటి రూపాయలు ప్రతి పంచాయతీకి కేటాయించాలని అన్నారు. గోదావరి నీటిని సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు అందించాలని అన్నారు. మణుగూరు, ఇల్లందు, కొత్తగూడెం, కొయ్యగూడెం కోల్ బెల్ట్ ఏరియాలో దుమ్ము ధూళి గాలిలో, నీటిలో, తినే ఆహారంలో చేరి క్యాన్సర్ బారిన పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణ చర్యగా మెగా హెల్త్ క్యాంపు పెట్టి క్యాన్సర్ రోగులను గుర్తించి వైద్య చికిత్సలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అందించాలని అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీలలో ప్రజాప్రతినిధులు లేకపోవడం వలన అభివృద్ధి కుంటుపడుతు వస్తున్నదని స్థానిక సంస్థల ఎలక్షన్స్ ప్రభుత్వం వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరుపల లాలు నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్, శేఖర్ నాయక్ బాలు నాయక్, వెంకట్ రామ్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తాహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన ఆదివాసీలు





- **వలస ఆదివాసీలకు కులం సర్టిఫికెట్లు ఇవ్వాలి**
- **ఎస్టి సర్టిఫికెట్ ఇవ్వకుండా ఆదివాసి విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేస్తే సహించం**
- **బహుజన్ సమాజ్ పార్టి చర్ల మండల కమిటి**

**చర్ల, మే19, ప్రజాజ్యోతి :** వలస ఆదివాసులకు ఎస్టి కుల సర్టిఫికెట్స్ ఇవ్వాలని సోమవారం చర్ల రెవిన్యూ కార్యాలయం ముందు ఆదివాసీలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కొండా చరణ్ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో మమేకమై జీవిస్తున్న ఆదివాసీలను వలస అనేటటువంటి పేరుతో ప్రభుత్వాలు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం ఎంతో అన్యాయమని అన్నారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఈ ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసుల దగ్గర ఉన్న భూమిని లాక్కోవడం కోసం ఈ ప్రాంతం నుంచి వీరిని వెల్లగొట్టడం కోసం కుట్రలు జరుగుతున్నాయని ఈ కుట్రలను ఎంత మాత్రం సహించబోమని అన్నారు. క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థుల చదువులు నాశనం అవుతున్నాయని వారి భవిష్యత్తు పాడవుతుందని వాపోయారు. ఒకప్రక్క కోర్టులు ఈ ఆదివాసులకు అనుకూలంగా తీర్పులు ఇస్తున్నప్పటికీ స్థానికంగా ఉన్న అధికారులు స్పందించకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. అంతేకాకుండా కొన్ని గ్రామాలకి సర్టిఫికెట్లు ఇవ్వడం మరి కొన్ని గ్రామాలకు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల రెవెన్యూ అధికారులపై పలు రకాల అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సర్టిఫికెట్లు ఇస్తే అందరికీ ఇవ్వాలని కొందరికి ఇచ్చి కొందరికి ఇవ్వకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఆదివాసులకు హామీలు ఇవ్వడం ఎన్నికల అనంతరం వీళ్లను పట్టించుకోకుండా పోవడం అనేటటువంటి పరిస్థితి నెలకొన్నదని, భవిష్యత్తులో ఈ కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఈ ఆదివాసి బిడ్డల ఆవేదనను అర్థం చేసుకొని తక్షణమే వలస ఆదివాసులకు ఎస్టీ కులం సర్టిఫికెట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆదివాసీలను అందరిని ఐక్యం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం తాహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని తాహసిల్దార్ హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఇచ్చిన సర్టిఫికెట్ల పై విచారణ జరిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సామల ప్రవీణ్, చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ , ఆదివాసి గ్రామ పెద్దలు చందు, జోగయ్య, రామయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవతల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవము



**పాల్వంచ(రూరల్), మే 19, ప్రజాజ్యోతి :** పాల్వంచ మండల పరిధి పాత సూరారం లోని కోయ గుంపులో ఘనంగా శ్రీ శీతల పరమేశ్వరి నాభి శిలా (బొడ్రాయి), ముత్యాలమ్మ, పోతురాజు, తత్ పరివార దేవతామూర్తుల ప్రానః విగ్రహ ప్రతిష్టా మహోత్సవం నిర్వహించారు. సోమవారం తుంగారం సిద్ధాంతి బ్రహ్మశ్రీ వేల్పుల వీరస్వామి శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిపారు. ఈనెల 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు పూజలు జరుపుతున్నారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మెస్సు రాములు, కొర్సా వీరభద్రం, మెస్సు రాము, మెస్సు పద్మారావు, తోలెం బాబురావు, పోడియం సత్యం, నక్కరబోయిన సైదులు, బోళ్ల కృష్ణ, పులిగుజ్జు సీతారాములు, పులిగుజ్జు రాము, గలిగే మహేంద్ర, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల పన్నులు వెంటనే చెల్లించాలి

- **వరంగల్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం**



**కొత్తగూడెం కలెక్టరేట్, మే 19, ప్రజాజ్యోతి:** జిల్లాలో ఉన్న వాహనాలన్నింటికీ పన్నులు విధిగా చెల్లించాలని వరంగల్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం అన్నారు. సోమవారం కొత్తగూడెం రవాణా శాఖ కార్యాలయ పరిశీలనకు విచ్చేసిన వరంగల్ డిప్యూటీ రవాణా శాఖ కమిషనర్ పురుషోత్తం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు నిర్ణీత సమయంలో విధిగా పన్నులు చెల్లించాలని, లేనిపక్షంలో అపరాధ రుసుము విధిస్తామని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ఆరంభం నాటికి బస్సుల ఫిట్నెస్ పన్నుల చెల్లింపులు పూర్తి చేయాలని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ వాహనాలు విధిగా రోడ్డు పన్ను చెల్లించాలన్నారు. ప్రభుత్వ వాహనాలన్నింటికీ నిర్ణీత సమయంలో పన్నులు చెల్లించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం కొత్తగూడెం జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి వచ్చిన డిప్యూటీ రవాణా శాఖ అధికారికి కొత్తగూడెం జిల్లా రవాణా శాఖ అధికారులు జ్ఞాపికగా పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి వి వెంకటరమణ, కొత్తగూడెం ఎం వి ఐ మనోహర్, ఎంవిఐ నిర్మలారెడ్డి, భద్రాచలం ఎం వి ఐ వెంకట పుల్లయ్య పాల్గొన్నారు.

## టేకులపల్లి తహశీల్దార్ గా పి.ముత్తయ్య



**టేకులపల్లి,మే19, ప్రజాజ్యోతి:** టేకులపల్లి నూతన తహశీల్దార్ గా పి.ముత్తయ్య బాధ్యతలు స్వీకరించారు. సోమవారం టేకులపల్లి మండల తహశీల్దార్ నాగభవాని బదిలీపై మహబూబాబాద్ జిల్లా గూడూరు కు వెళ్లడంతో నూతన తహశీల్దార్ గా అదే మండలంలో డీటీగా విధులు నిర్వహిస్తున్న పి.ముత్తయ్యను తహసిల్దార్ గా నియమిస్తున్నట్లు కలెక్టర్ ఆఫీస్ నుంచి ఉత్తర్వులు వెలువడినాయి అని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి చెందిన రైతుల, వివిధ పథకాల లబ్ధిదారులు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి తహశీల్దార్ కార్యాలయంలో కలవాలని మధ్య దళారుల ప్రమేయం లేకుండా కార్యాలయనికి వచ్చి సంప్రదించాలని కోరారు. రెవెన్యూ కార్యాలయంలోని సిబ్బంది వారిని శాలువాతో సన్మానించి, స్వీట్లు తినిపించారు.

## గిరిజనుల భూములు కబ్జాకు గురైతే ఉపేక్షించేది లేదు



**టేకులపల్లి,మే19,ప్రజాజ్యోతి:** మండలంలోని గంగారం ఉమ్మడి పంచాయతీ కిష్టారం ,లచ్చగూడెం ,గంగారం, సంపత్ నగర్ ,వజ్జోనిగూడెం చర్ల పెల్లి రోడ్డు గుంపు, టేకుల గుంపు, ఉలవచేలక గ్రామాలలోని గిరిజన రైతులు నాయకులు సోమవారం గంగారం గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భూభారతి చట్టంపై చర్చించి ప్రభుత్వానికి స్థానిక శాసనసభ్యులకు దరఖాస్తు సమర్పించాలని ఏక ముక్తకంఠంతో ముందుకు సాగారు. సంపత్ నగర్ గ్రామానికి చెందిన అబ్బినేని సాంబశివరావు భూ వివాదం పై వరుసగా పత్రికలలో కథనాలు వస్తున్నందున సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. అసలు సాంబశివరావుకు ఆ సర్వే నెంబర్లు భూమిలేదని ఆ సర్వే నెంబర్లు మిట్టపల్లి గ్రామానికి చెందిన గిరిజన రైతులవని వారు తెలిపారు . వజ్జోని గూడెం గ్రామ సమీపంలో సిఐ నర్సయ్య భూమి విషయమై సభ్యులు అందరూ అండగా ఉండాలని, గిరిజనుల భూములు కబ్జాకు గురైతే ఉపేక్షించేది లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగారం మాజీ సర్పంచ్ పాయం సమ్మయ్య, జోగా రామనాథం, కొరస మల్లయ్య, కొమరం చిట్టిబాబు , మెట్ల వెంకటేశ్వర్లు , కల్తీ కృష్ణయ్య, మూతి కృష్ణయ్య , బోల్లి కృష్ణ, లింగారావు పాల్గొన్నారు .

## గ్రామపంచాయతీ కి ప్రత్యేక అధికారిని నియమించాలి

- పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నోముల భానుచందర్ డిమాండ్



**టేకులపల్లి, మే18, ప్రజాజ్యోతి :** టేకులపల్లి గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారిని నియమించాలని టేకులపల్లి గ్రామ పంచాయతీ 1వ వార్డు మాజీ ప్రగతిశీల యువజన సంఘం ( పి. వై. యల్) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో టేకులపల్లి గ్రామ పంచాయతీ కి ప్రత్యేక అధికారి గా ఉన్న మండల ఎంపీడీవో రవీందర్ రావు వ్యక్తిగత సెలవుల్లో వెళ్ళాడం ద్వారా అప్పటి నుండి టేకులపల్లి గ్రామ పంచాయతీ కి ప్రత్యేక అధికారి లేరు అసలే సర్పంచ్ కాలం పూర్తి ఆ పదవులు ఖాళీగా ఉండడం వల్ల ఈ ప్రత్యేక అధికారి పాలనను పెట్టారు. అప్పటి నుండి గ్రామ పంచాయతీ లో నిధులు లేక ఉన్న నిధులతో సొంత డబ్బులతో, పని చేయిస్తే బిల్లులు కాక అభివృద్ధి కుంటు పడుతుంది. పైగా ఆర్థికంతో కూడుకున్న పనులు ఇప్పుడు చేపించడం కత్తి మీద సాము లా మారిందిఅని వారు ఆరోపించారు. దీనికి తోడు గ్రామంలో ఎక్కడ చూసినా వీధి లైట్లు, బ్లీచింగ్ లేక గ్రామస్థులు ఆగ్రహంతో ఉన్నారు. ఇప్పుడు ఏ పని చేపించాలన్న సర్పంచ్ స్థానంలో ఉన్న ప్రత్యేక అధికారికి తెలియజేయాల్సి ఉంది. మండల కేంద్రంలో ఉన్న గ్రామ పంచాయతీ కి ప్రత్యేక అధికారి లేకపోవడం వల్ల చాల పనులు ఆర్థికంతో ముడిపడి ఉన్నందున పెండింగ్ పడుతున్నాయి. ఇకనైనా గ్రామ పంచాయతీ లో అత్యవసర సేవలు కొనసాగేలా వెంటనే ప్రత్యేక అధికారిని నియమించి టేకులపల్లి గ్రామ పంచాయతీ ని అభివృద్ధి చేయలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రామ దేవతల పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి, మే19, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామంలో బొడ్రాయి, ముత్యాలమ్మ, ప్రతిష్టలో భాగంగా 16 రోజుల పండుగ సందర్భంగా గ్రామదేవతలకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య - లక్ష్మి , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్- ఉమా పూజాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ



**భద్రాచలం, మే 19(ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలో మూలవరులకు హైదరాబాద్కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం అవ్వాలి






- సిపిఐ శతవసంతాల వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి
- ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో పాల్వంచ మండలాన్ని మరింత అభివృద్ధి పరుచుకుందాం

**పాల్వంచ(రూరల్), మే 19,ప్రజా జ్యోతి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సీపీఐ ముఖ్యకార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి పంచాయతీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు రచించి ఎన్నికలకు సంసిద్ధం కావాలని, పార్టీని మరింత విస్తరించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామం, బస్తీలో ఉత్సవాలు ఘనంగా జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని పునరుద్ఘాటించారు. క్షేత్రంలో ఉంటూ అన్నివర్గాల ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే సీపీఐ కి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని తెలిపారు. పాల్వంచ ప్రాంత సమగ్ర అభివృద్ధిపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారని, ఇప్పటికే వివిధ పథకాలతో రోడ్లు, డ్రైన్లు, నీటి పథకాలు శరవేగంగా పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. నిమ్మల రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గుండాల నాగరాజు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పు శెట్టి రాహుల్, నాయకులు ఇట్టి వెంకట్రావు, కొంగర అప్పారావు, వేములపల్లి శ్రీనివాసరావు, ఆవుల సతీష్, వర్క అజిత్, బానోత్ రంజిత్, ఉండ్రాతి రవి, మన్యం వెంకన్న, ఇరుకులపాటి సుధాకర్, జక్కుల లింగేశ్వర్, ఎర్రగడ్డ ప్రభాకర్, చంచలపురి శ్రీనివాస్, సాయిలు శ్రీనివాస్, మేక రాంబాబు, నెట్ట అమృతరావు, ఎస్.కె కాసిం లాల్ సింగ్ బాలు, ముగ్గితే వెంకట ముత్యం, బాద్ చెన్నయ్య, బానోత్ వినోద్, వజ్జా సత్యం, వడ్లకొండ మేరమ్మ, నెల్లెం వీరేష్ తదితరులు పాల్గొన్నారు.


## కలలే ఆయుధంగా ఉద్యమించినవాడు సైదయ్య

- ప్రజానాట్యమండలి నాయకులు ఐ వి



**భద్రాచలం టౌన్, మే 19(ప్రజాజ్యోతి):** కలలే ఆయుధంగా ఉద్యమించిన ప్రజా కళాకారుడు అమరజీవి కామ్రేడ్ సైదయ్య అని ప్రజానాట్యమండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు ఐ.వెంకటేశ్వరరావు (ఐ.వి)అన్నారు. సైదయ్య 22వ వర్ధంతి సందర్భంగా ముందుగా సైదన్న చిత్రపటానికి ప్రజా కళాకారులు ఐవి, స్వామి, సుధాకర్, మాధవరావు, సింగు.కోటేశ్వరరావు,లక్ష్మి, గౌతమి, లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రజానాట్యమండలి కళాకారుల ఆట-పాట కార్యక్రమం లో భాగంగా ఐ వి మాట్లాడాతు పాలకులు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను కామ్రేడ్ సైదయ్య పల్లె సుద్దులు, పాటలు, వీధి నాటకాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరిచేవారు అని అన్నారు. నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజలను విడగొట్టి తన రాజకీయ ప్రయోజనాలను కాపాడుకుంటుందని విమర్శించారు. ప్రజా కళారూపాల ద్వారా బిజెపి మతోన్మాద విధానాలను ప్రజలలో ఎండగట్టడమే అమరజీవి కామ్రేడ్ సైదయ్యకు మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు. ప్రపంచీకరణ విధానాలు అమలు జరుగుతున్న నేపథ్యంలో సాంస్కృతిక రంగంలో మన కృషి పెరగాల్సిన అవసరం ఉందని, అందుకు ప్రజా కలలను ప్రోత్సహించాలని ఆయన అన్నారు. సైదన్న ఉద్యమ అనుభవాలతో ఆయనపై ప్రజా కళాకారులు కవి రచయిత గద్దం సుధాకర్ వ్రాసిన పాటల పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది.

## అన్నదానానికి రూ.లక్ష వితరణ



**భద్రాచలం, మే 19(ప్రజాజ్యోతి):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో అన్నదానం నిమిత్తం వరంగల్కు చెందిన రామవీరాస్వామి, విమల దంపతులు రూ.100116 విరాళంగా అందజేశారు. వీటిని ఆలయ అధికారులకు అందించి అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

### రామయ్యకు వెండి అభిషేకం జల్లెడ వితరణ...

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారికి కొత్తగూడెంకు చెందిన భక్తురాలు కమలమ్మ రూ.50వేల విలువైన వెండి అభిషేకం జల్లెడను వితరణగా అందజేశారు. అనంతరం స్వామివారికి భక్తురాలు ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వే బోగస్

- మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్

**భద్రాచలం టౌన్, మే 19 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అనేక అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తక్షణమే ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వేను నిర్వహించాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. భద్రాచలం నియోజకవర్గంలోని భద్రాచలం. దుమ్ముగూడెం, చర్ల మండలాలలో అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ ఇష్టా రీతిగా వ్యవహరించి గ్రామపంచాయతీ కార్యదర్శులను చెప్పు చేతల్లో పెట్టుకొని తమకు అనుకూలమైన వారికి, అనర్హులైన వారికి ఇండ్లు కేటాయించారని అనేకమంది చేసిన ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయన్నారు. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు



అందడం లేదని, బిల్డింగులు, భూములు, వాహనాలు ఉన్న వారి పేర్లనే ఇండ్ల సర్వేలో చేర్చారని తెలిపారు. నిరుపేదలు, జాగా ఉండి ఇండ్లు లేనివారికి, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించలేదని ఇది వాస్తవమని పేర్కొన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ భద్రాచలం నియోజకవర్గంలో పూర్తిస్థాయి విచారణ చేసి తప్పుడు సర్వే చేసి అనర్హులకు ఇండ్లు కేటాయించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతల కుటిల బుద్ధి బట్టబయలైందని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాల్సింది నాయకులు కాదని, అధికారులకు ఈ విషయం సోయలేదని ఆరోపించారు. సర్వేను రాజకీయ నాయకులు నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ అక్రమ సర్వే పై తగు చొరవ తీసుకొని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో అధికారులు తప్పులు చేస్తే వారి ఉద్యోగాలకి ఎసరు వస్తుందని ఆయన హెచ్చరించారు. రీ సర్వే చేసి అర్హులను ఎంపిక చేయకపోతే, అక్రమ సర్వే పేర్ల జాబితాను కోర్టు దృష్టికి తీసుకువెళ్లి నిజమైన లబ్దిదారులకు మేలు జరిగేంతవరకు న్యాయపోరాటం చేస్తామని పూనెం ప్రదీప్ కుమార్ హెచ్చరించారు.

## సుందరయ్య ఉద్యమ స్ఫూర్తితో యువత ఉద్యమాలలో భాగస్వామ్యం కావాలి

**ములకలపల్లి, మే 19, ప్రజాజ్యోతి:** ఉద్యమమే ఊపిరిగా నిరాడంబరంగా జీవించిన కమ్యూనిస్టు పార్టీ యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సభ ను సోమవారం మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో సుందరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు నిమ్మల మధు మాట్లాడుతూ... పుచ్చలపల్లి సుందరయ్య గారు పిన్న వయసులోనే ఆనాటి భూస్వామ్య, పెట్టుబడి దారి వ్యవస్థ కు వ్యతిరేకంగా పోరాడి కూలీ రేట్లు పెంచి భూస్వాములు దగ్గర ఉన్న భూములను పేద ప్రజలకు పంచారని అన్నారు. అదర్శప్రాయంగా తన జీవితం గడిపాడు దేశంలోనే మొట్టమొదటి సారిగా ప్రతి పక్ష పార్లమెంటు సభ్యుడు ఎన్నికై గొప్ప పార్లమెంటుయిన్ గా గుర్తింపు పొంది దేశ ప్రజలకు గొప్ప సేవలు అందించారని తెలిపారు. పుచ్చలపల్లి సుందరయ్య ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ పెట్టుబడి దారి అనుకూల, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని సాగు వేల ఎకరాలు సాగుకు అనువైన భూములు బీడు భూములుగా ఉన్నాయని ఈ భూములకు సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ప్రాజెక్టులకు చెరువులకు మళ్ళించి మండల రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూకంటి రవికుమార్, గోపగాని లక్ష్మీ నరసయ్య, కుంజా రామ్మూర్తి, వైరు ప్రసాద్, చెడే పద్మావతి, గడ్డం వెంకటేశ్వర్లు, తేజవత్ జగ్గు, మోడె రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలు

- జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి




**కొత్తగూడెం, మే 19, ప్రజా జ్యోతి :** క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలుగా నిలుస్తాయని క్రీడల పట్ల శారీరక దృఢత్వం పెరుగుతుందని, జిల్లా క్రీడల్లో రాణించి రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థాయిలో ఉంచాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరంధామరెడ్డి అన్నారు . సోమవారం వేసవిలో ఇస్తున్న కరాటే శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. శిక్షణ శిబిరంలో నేర్చుకుంటున్న పిల్లలతో పరంధామయ్య ముచ్చటించడం జరిగింది. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసివి శిక్షణ శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్రీడల్లో వాటి ప్రాముఖ్యతను పిల్లలకు వివరిస్తూ టైక్వాండో వలన కలిగే లాభాలను పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు క్రీడలు ఆడటం వలన మానసిక ఉల్లాసం శారీరక ధృడత్వంతో పాటు మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించుటకు క్రీడలు దోహదపడుతాయి అని అన్నారు. సమ్మర్ టైక్వాండో కోచింగ్ క్యాంప్ లక్ష్మీదేవి పల్లి అశోక్ నగర్ లో నిర్వహిస్తున్న కోచ్ ఇంచార్జ్ టైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఇనిగాల మొగిలిని అభినందించారు.

## పిడుగుపాటుకు ఒకరు మృతి

- మరొకరిని ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు

**ఇల్లందు, మే 19, ప్రజాజ్యోతి:** మండలంలోని రేపల్లెవాడ పంచాయతీ కట్టుగూడెం గ్రామంలో పిడుగుపాటుకు పరిటాల పుల్లయ్య (45) అక్కడికక్కడే మృతిచెందగా, పరిటాల వెంకన్నను ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించిన ఘటన సోమవారం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రేపల్లెవాడ పంచాయతీ కట్టుగూడెం గ్రామంలో పరిటాల పుల్లయ్య, పరిటాల వెంకన్న లకు చెందిన 5 ఎకరాల వ్యవసాయ భూమిలో బావి త్రవ్వించే క్రమంలో ఒక్కసారిగా పిడుగు పడడంతో పరిటాల పుల్లయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి సోదరుడు పరిటాల వెంకన్నను చికిత్స నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.





## విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి టిఎన్ఆర్ ట్రస్ట్ లక్ష రూపాయల విరాళం



**ములకలపల్లి, మే 19, ప్రజాజ్యోతి:** మండలంలోని నరసాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయం, బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి తాండ్ర నారాయణ రావు ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. సోమవారం నరసాపురం గ్రామంలో ఆలయ కమిటీ సభ్యులకు టి ఎన్ ఆర్ ట్రస్ట్ ప్రతినిధులు లక్ష రూపాయల చెక్కును అందజేసారు. గ్రామంలో ఈ నెల 29,30,31 తేదీలలో జరిగే కోదండ రామాలయం, ముత్యాలమ్మ, నాభిశిల ప్రతిష్టా మహోత్సవానికి విరాళం అందజేసిన టి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు కు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ ఆర్ ట్రస్ట్ భాద్యులు నరాటి ప్రసాద్, కొదుమూరి పుల్లారావు, తాండ్ర లక్ష్మణరావు, ఇనుగంటి రాము, డాక్టర్ గోపీ, గోపాల్, పువ్వాల లలితా రావు, ఆలయ కమిటీ సభ్యులు ఎర్రగొర్ల రామారావు, బజ్జూరి కృష్ణ, గుంట్రూ సాయిరాం, మరీదు నాగు, బజ్జూరి ఈశ్వర్ పామర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లి తహసీల్దార్ గా గన్యా నాయక్



**ములకలపల్లి, మే 19, ప్రజాజ్యోతి:** ములకలపల్లి నూతన తహసీల్దార్ గా భుక్యా గన్యా నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో డి ఏ ఓ గా వీధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీ పై ఇక్కడికి రాగా, ములకలపల్లి లో విధులు నిర్వహిస్తున్న గుడ్ల పుల్లారావు బదిలీ పై అన్నపురెడ్డిపల్లి మండల తహసీల్దార్ గా బదిలీపై వెళ్లారు. నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన గన్యా నాయక్ కు కార్యాలయ సిబ్బంది, మండల అధికారులు, పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎరువుల దుకాణంలో షార్ట్ సర్క్యూట్

- ఎరువులు, పురుగుల మందులు, విత్తనాలు దగ్ధం
- రూ. 2 కోట్లకు పైగా నష్టం




**ఇల్లందు, మే 19, ప్రజాజ్యోతి :** పట్టణంలోని శ్రీ ఆదిత్య సాయి ఎంటర్ప్రైజెస్ దుకాణంలో ఆదివారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ జరిగింది. వెంటనే గమనించిన యజమాని ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా హుటాహుటిన చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. యజమాని పొద్దుటూరు నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం శ్రీ ఆదిత్య సాయి ఎంటర్ప్రైజెస్ లోని ఎరువులు, పురుగుల మందులు, విత్తనాలు పూర్తిగా దగ్ధమయ్యాయన్నారు. దగ్ధమైన ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల ధరలు సుమారుగా రూ. 2 కోట్లకు పైగా ఉంటుందని పేర్కొన్నారు. ఫైర్ అధికారులు, వ్యవసాయ శాఖ, రెవెన్యూ ఆర్ఐ, పోలీస్ అధికారులు ఘటన స్థలానికి వచ్చి విచారణ చేపట్టారు. కాగా శ్రీ ఆదిత్య సాయి ఎంటర్ప్రైజెస్ లో షార్ట్ సర్క్యూట్ జరిగిన విషయం తెలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం వెళ్లి షార్ట్ సర్క్యూట్ గల కారణాలు, జరిగిన నష్టం గురించి యజమాని పొద్దుటూరు నాగేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.